## యూజీసీ గైడ్‌లైన్స్ అమలు చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీలో యూజీసీ-2018 గైడ్‌లైన్స్ అమలు చేయాలని తెలంగాణ డాక్టోరేట్స్ అసోసియేషన్(టీడీఏ) విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 21కు సవరణలు చేయాలని కోరారు. పీహెచ్డీకి 10 మార్కులు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన ప్రతినిధులు, 30 మార్కులకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న 3వేల అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కేవలం అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి జారీ చేసిన 21 జీవోను సవరించి, ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను కూడా భర్తీ చేయాలన్నారు. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) అర్హత లేదా పీహెచ్డీ వంటి కనీస అర్హతలను తప్పనిసరి చేయకపోవడం యూజీసీ నిబంధనలకు విరుద్ధమన్నారు.

## ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ పీజీ డిప్లొమా కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ డిప్లొమా ఇన్ బయో ఇన్ఫర్మేటిక్స్, పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ మేనేజ్మెంట్, పీజీ డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, పీజీ డిప్లొమా ఇన్ మ్యాథమెటిక్స్ తదితర కోర్సుల పరీక్షల ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను దూరవిద్య కేంద్రం నుంచి పోస్టులో పొందుతారని చెప్పారు. ఈ రివాల్యుయేషన్ కు ఒక్కో పేపర్కు రూ.700 చొప్పున చెల్లించి ఈ నెల 17వ తేదీలోగా టీఎస్ ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 300 అపరాధ రుసుముతో ఈ నెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందగోరేందుకు ఒక్కో పేపర్ కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 17వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

# జ్ఞానోదయమై వెలిగిన పూలే..

- పూలే జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యేలు
- జ్యోతిబా పూలే సేవలను కొనియాడిన నేతలు


పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు


మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, తదితరులు

సికింద్రాబాద్/కంటోన్మెంట్/సనత్‌నగర్/ముషీరాబాద్, ఏప్రిల్ 11: సమాజంలో అలుముకున్న చీకటి తెరలను చీల్చేందుకు తన జీవిత సహచరి సావిత్రిబాయితో కలిసి అక్షరమే జ్ఞానోదయమై వెలిగిన మహాత్మా జ్యోతీరావు పూలే త్యాగం, కృషి మరువలేమని పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మా పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో వేళ్లూనుకొని ఉన్న మూఢనమ్మకాలు, అస్పృశ్యతపై పోరాడారని కొనియాడారు. నిరక్షరాస్యత నిర్మూలనకు జీవిత చరమాంకం వరకు పూలే దంపతులు పోరాడారని పేర్కొన్నారు. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో పూలే సేవలను కొనియాడుతూ పలు కార్యక్రమాలు నిర్వహించారు.


జేబీఎస్‌లోని కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్టీసీ బీసీ ఉద్యోగుల గౌరవాధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్, తదితరులు


మహాత్మా పూలే చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ హేమలత, బీఆర్ఎస్ నాయకులు తదితరులు


పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ వి శ్రీనివాస్‌రెడ్డి, నేత శ్రీనివాస్, శ్యాంసుందర్, ఎ.శ్రీనివాస్ తదితరులు


పోస్టర్ మేకింగ్ పోటీల్లో భాగస్వామ్యం అవుతున్న విద్యార్థులు



పోస్టర్ మేకింగ్ పోటీల్లో భాగంగా జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని రూపొందిస్తున్న విద్యార్థి



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నగేష్ ముదిరాజ్, తదితరులు


బోయిన్‌పల్లిలో చౌరస్తాలో నివాళులర్పిస్తున్న బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, ప్రభుగుప్తా తదితరులు


జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బాలగౌని బాలరాజు గౌడ్, తదితరులు


మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, గజ్జెల నాగేష్, తదితరులు


ఓయూలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీసీ, అధికారులు, తదితరులు


గాంధీనగర్‌లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఎమ్ఎన్ శ్రీనివాస్‌రావు


వేడుకల్లో భాగంగా పోటీల్లో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు


తార్నాకలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్



రాంనగర్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు శుక్రవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి సీతారామ కళ్యాణ తలంబ్రాలు, ప్రసాదం అందజేశారు. బీ ఆర్ఎస్ నాయకుడు జయసింహ, సంఘ అధ్యక్షుడు అధ్యక్షుడు వి సుధాకర్ గుప్తా, చామల శ్రీనివాస్, సత్య వర్ధన్, పులిగిల్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. **- ముషీరాబాద్, ఏప్రిల్ 12:**



ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బీటెక్ విద్యార్థినికి సనత్నగర్ జెక్కాలనీలోని మునగాల నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చేస్తున్న ఇ.సౌమ్య చదువు కొనసాగించలేని పరిస్థితి తలెత్తింది. విషయం తెలుసుకున్న ట్రస్ట్ అధ్యక్షులు మునగాల రామిరెడ్డి, జయలక్ష్మమ్మ దంపతులు శుక్రవారం ఓ కార్యక్రమంలో రూ.35 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మునగాల మాధవరెడ్డి, నీలిమ దంపతులు పాల్గొన్నారు. **– అమీర్‌పేట్, ఏప్రిల్ 11:**



## పౌష్టికాహార బ్యాగుల పంపిణీ

అడ్డగుట్ట, ఏప్రిల్ 11: అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు ప్లాన్ ఇండియా సహకారంతో పౌష్టికాహార బ్యాగులను 25 మందికి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడ్డగుట్ట టీబీ సిబ్బంది సీనియర్ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సీవీఎన్ రాజు, హెల్త్ సూపర్ వైజర్ సుబ్బారావు పాల్గొన్నారు.

## 'సాధికారత ద్వారానే అన్ని వర్గాల అభివృద్ధి'

ఉస్మానియా యూనివర్సిటీ: సాధికారత ద్వారానే అన్నివర్గాలు అభివృద్ధి చెందుతాయని అమెరికాలోని టెక్సాస్ ర్సిటీ ప్రొఫెసర్ సుదర్శన్, కాలబురిగి సెంట్రల్ వర్సిటీ ఆఫ్ కర్ణాటక గౌర్ఖడే అన్నారు. సాధికారత అనేది గణనీయమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ నాయకులకు దారితీస్తుందని చెప్పారు. ఓయూలో నిర్వహిస్తున్న మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా 'ఎన్స్యూరింగ్ లాంగ్ టర్మ్ ఎంపవర్మెంట్ ఆఫ్ మార్జినలైజ్డ్ సెక్షన్స్ త్రో సస్టైనబుల్ డెవలప్మెంట్ అండ్ కాన్స్టిట్యూషనల్ పాలసీస్' అంశంపై వెబినార్ నిర్వహించారు. ప్రొఫెసర్ సుదర్శన్, డాక్టర్ సుజాత ప్రసంగిస్తూ అవగాహన, హక్కుల విద్య, బలాలను గుర్తించడం, సామర్థ్య నిర్మాణం వంటివి ఎంతో ముఖ్యమని చెప్పారు. అన్నివర్గాలు సాధికారత సాధించేందుకు ఉన్న వ్యవస్థగత అడ్డంకులను తొలగించాలని ప్రభుత్వానికి సూచించారు. హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు సాధికారత కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషిని వివరించారు. కుల ఆధారిత వివక్ష, లింగ ఆధారిత వివక్ష, కుల దురాగతాలు, సంస్థాగత ఉదాసీనతతో దళిత మహిళలు నిరంతరం సవాళ్లు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కన్వీనర్‌గా ప్రొఫెసర్ శ్రీనివాసులు, కోకన్వీనర్లుగా ప్రొఫెసర్ విద్యాసాగర్, ఉపేందర్ వ్యవహరించారు.

## ప్రారంభమైన స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేన్లు

బేగంపేట్ ఏప్రిల్ 11: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి వచ్చింది. బేగంపేట పాటిగడ్డలోని వల్లభ్ నగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మొదటిసారిగా స్లాట్ బుకింగ్ విధానం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ శుక్రవారం మొదలైంది. ఇది వరకు ప్రతిరోజూ పదుల సంఖ్యలో జనం వచ్చి రిజిస్ట్రేషన్ కోసం పడిగాపులు కాసే పరిస్థితి ఉండేది. ఈ నేపథ్యంలో ఒక్కో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావడానికి గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. స్లాట్ బుకింగ్ విధానం అందుబాటులోకి రావడంతో నిర్ణీత సమయం ప్రకారం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి చేరుకుని నిమిషాల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. వల్లబ్ నగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తొలి రోజు 17 స్లాట్ బుకింగ్లు కాగా, 13 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఒక్కొక్కరికీ 15-20 నిమిషాల వ్యవధిలోనే అధికారులు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేశారు. మొదటి రోజు స్లాట్ బుకింగ్ విధానం అమ లు తీరును స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ సైదిరెడ్డి, టీఎన్జీఓస్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్), సబ్‌రిజిస్ట్రార్ ఎంఏ ముజీబ్ పరిశీలించారు. వల్లభ్‌నగర్ ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ మదన్ స్లాట్ బుకింగ్ విధానం తీరు, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు పట్టే సమయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

## పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో ఈ నెల 17న చలో సెక్రటేరియట్ పేరుతో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. దశాబ్దాలుగా యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. దేవకల్లో పార్ట్ టైం టీచర్లకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్ట్ టైం అధ్యాపకుల అనుభవానికి వెయిటేజీ మార్కులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు డాక్టర్ జూలూరి నాగేశ్వర్, డాక్టర్ జానకి రెడ్డి, డాక్టర్ దుబ్బ రంజిత్, డాక్టర్ యుగంధర్, డాక్టర్ సుమన్ కుమార్, డాక్టర్ రామస్వామి, డాక్టర్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

బొల్లారం, ఏప్రిల్ 11: హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ తెలిపారు. శుక్రవారం ఇంపీరియల్ గార్డెన్లో ఏసీపీ, పలు పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ హనుమాన్ జయంతి శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా భక్తులు పోలీసులకు సహకరిస్తూ ముందుకు సాగాలని సూచించారు. సుమారు 700 మంది పోలీస్ సిబ్బందితో తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం ప్రాంగణం చుట్టూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలీసులు అనుమతి లేకుండా డ్రోన్లు ఎగరవేయవద్దని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఏసీపీ రమేష్, గోపాల కృష్ణమూర్తి, బోయిన్పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, రామకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్

### డీజేలకు అనుమతి లేదు..

ముషీరాబాద్/కవాడిగూడ: హనుమాన్ శోభయాత్ర ప్రశాంతంగా సాగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి కోరారు. శుక్రవారం ముషీరాబాద్ కనిష్ ఫంక్షన్ హాల్‌లో పీస్ కమిటీ సభ్యులు, పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శోభయాత్ర ఇటువంటి ఆటంకాలు లేకుండా సాగేలా చూడాలని కోరారు. పరిమితికి మించి సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించరాదని కోరారు. కార్యక్రమంలో పీస్ కమిటీ ప్రతినిధులు ఉద్య శ్రీ, అబ్దుల్ ఖాదర్, చంద్రశేఖర్, మహమ్మద్ అలీ, మోహన్ రావు, మహమ్మద్ ఖదీర్, ముని కుమార్ ల తో పాటు ముషీరాబాద్, చిక్కడపల్లి పోలీసులు పాల్గొన్నారు. చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, ముషీరాబాద్ సీఐ రాంబాబు, డీఐ, ఎస్ఐలతోపాటు స్థానిక పీస్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



మోండా డివిజన్ శివాజీనగర్‌లోని పెరుమాళ్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం జరిగింది. ఆలయ జీర్ణోద్ధారణ అష్టబంధన మహా సంప్రోక్షణ పూజల్లో భాగంగా హోమాలు నిర్వహించారు. శుక్రవారం రామానుజ పెద్దజీయర్ స్వామిజీ చేతుల మీదుగా పూజలు నిర్వహించారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, ఏపీలోని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నససింహరెడ్డి పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ వై.నర్సారెడ్డి ఎమ్మెల్యేలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ ఈఓ సత్యమూర్తి, స్థానిక కార్పొరేటర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **– మారేడ్‌పల్లి, ఏప్రిల్ 11:**

## సాహితీ కృషీవలుడు 'బిరుదురాజు'

ఉస్మానియా యూనివర్సిటీ: జానపద సాహిత్య సముద్రాన్ని మేధోమథనం చేసిన కృషీవలుడు బిరుదురాజు రామరాజు అని పలువురు వక్తలు కొనియాడారు. ఆ కాలంలో తమ సాహితీ సామ్రాజ్యానికి ఆయనే రారాజు అని గుర్తు చేసుకున్నారు. ఆయన శత జయంతి సందర్భంగా ఓయూ తెలుగు విభాగంలో 'ఆచార్య బిరుదురాజు రామరాజు సాహితీ సమాలోచనం' పై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాలలోని రూమ్ నంబర్ 133లో తెలుగు విభాగం హెడ్ ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ వెలుదండ నిత్యానందరావు, ప్రముఖ సినీగేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కాసిం హాజరయ్యారు. వారు మాట్లాడుతూ తమ యశస్సును త్యాగం చేసింది ఒకరు శిల్పులనీ, మరొకరు జానపద కవులనీ అన్నారు. తమ కళా సంపదని సమాజపరం చేసిన మహోన్నత వ్యక్తిత్వాలను పరిశోధించిన గొప్ప పరిశోధకుడు బిరుదురాజు అని కీర్తించారు. అధ్యయనం, బోధన, పరిశోధన అనే మూడింటిని సమపాళ్లలో సమన్వయం చేసుకొని పనిచేసే వారే నిజమైన ఆచార్యులనీ, అటువంటి పద్ధతులను పాటించే రామరాజు ఇంతటి స్థాయిలో నిలబడ్డారని అన్నారు. నిజమైన పరిశోధకులను సమాజం వెయ్యేండ్లైనా గుర్తు చేసుకుంటుందని అన్నారు. సదస్సుకు కన్వీనర్‌గా డా.ఎస్.రఘు నివేదికను సమర్పించారు. తెలుగు పాఠ్య ప్రణాళికా సంఘం అధ్యక్షులు డాక్టర్ విజయలక్ష్మి, పలు వర్సిటీల తెలుగుశాఖ అధ్యాపకులు, పరిశోధకులు, నిజాం కాలేజీ, శ్రీరామ చంద్ర కాలేజీ, ఏవీ కాలేజీ విద్యార్థులు, సాహితీ ప్రియులు, బిరుదురాజు రామరాజు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి పిలుపునిచ్చారు. ఆ దిశగా విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఓయూ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో వార్షిక మేనేజ్మెంట్ ఫీట్ 'బ్లిట్జ్ గ్రెగ్ – 2కే25' నిర్వహిస్తున్నా రు. 'ఫ్యూచర్ ప్రేన్యూర్ షిప్-క్రియేటింగ్ లీడర్స్ ఆఫ్ టుమారో' థీమ్‌తో నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యాపార నాయకత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుత యుగంలో డిజిటల్ మార్పు శరవేగంగా జరుగుతోందని, అందుకు అనుగుణంగా విద్యార్థులు కూడా మారాలని సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలని కోరారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుందని, అందుకు అనుగుణంగా విద్యార్థులు తమను తాము మార్చుకోవాలని సూచించారు. బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ ప్రొఫెసర్ వై జహంగీర్ మాట్లాడుతూ కార్యక్రమం గురించి వివరించారు. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, ఆలోచనలు కార్యాచరణను కలుసుకునే ప్రదేశమని చెప్పారు. విద్యార్థులు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నాయకులుగా రూపాంతరం చెందించే వేదికగా దీనిని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ శ్రీ రాములు, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శేఖర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సమున్నత, ప్రొఫెసర్ స్మిత సాంబ్రాణి, ప్రొఫెసర్ వెంకటయ్య, డాక్టర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 11: సెల్‌ఫోన్ మాట్లాడుతూ పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తిని రైలు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. గురువారం రాత్రి నాగర్ సోల్ నర్సాపూర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు చర్లపల్లి-ఘటుకేసర్ రైల్వే స్టేషన్ల మధ్య ఫోన్ మాట్లాడుతూ వెళ్తున్న యువకుడు (25) లోకో పైలెట్ గుర్తించి హారన్ కొట్టినప్పటికి అతడు గుర్తించకపోవడంతో రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్ అన్నారు. సంఘం రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకుల సమావేశం శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఆయన మాట్లాడు తూ పెండింగ్లో ఉన్న బిల్లును వెంటనే విడుదల చేయాలని, రిటైర్మెంట్బె నిఫిట్స్ లు, డీఏలను విడుదల చేయాలని ఆయన కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పిక్కునాయక్, సాధిక్‌షా, చంద్రయ్య, సురేష్, వీరన్న సింగ్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

It is inform the general public that my client Sri Uttam Singh S/o Late Ram Singh is R/o H.No.6-3-672/1, Panjagutta, Hyderabad, has entered into an agreement with Sri Sunchu Madhan Kumar S/o Sri Sunchu Ramaiah Mallesham, R/o H.No. 6-3-1185/6, B.S Maktha, Begumpet, Hyderabad, Telangana state for purchase of House bearing Municipal No.6-3-1185/6, (PTIN.1100624273) Consisting of Ground Floor, First Floor and Second Floors, admeasuring on an area of 60 Sq.Yards or equivalent to 50.16 Sq.Mts, Situated at B.S. Maktha, Begumpet, Hyderabad, T.S, bounded by North : Portion of H.No. 6-3-1185/6, South: Road, East: Lane, West: Lane, and paid substantial amount in respect of said property.

It is further informed that if any persons are interested in claiming the title over the above said House may contact the undersigned with relevant documents within 15 days from the date of publication, failing which my client will proceed with the execution of sale deed in his favour and no objections whatsoever will be entertain subsequently.

TS/ 2030/1998
Sd/- G.MALLESHAM YADAV
Advocate
# 5-5-8/5, F-301, Vishnu Enclave, N/R Rao's High School, Sangeeth Nagar, Kukatpally, Hyderabad-72.
Cell: 9948992212